క్లుప్తంగా

ఘనంగా తైలాభిషేకం



కడియంలో తైలాభిషేకం చేస్తున్న రత్నరాజు

కడియం: స్థానిక సారోనూ దైవిక స్వస్థతశాలలో శనివారం తైలాభిషేక పండగ ఘనంగా నిర్వహించారు. 40 రోజుల ఉపవాస ప్రార్థనల అనంతరం ఈ పండగను రెవరెండ్ డాక్టర్ డి.రత్నారాజు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రైస్తవులకు తైలం పోసి ప్రార్థించి అభిషేకించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విశ్వాసులకు సమనస భూలక్ష్మి, గొడవర్తి సుధ, గెద్దం రత్నం, బేబీ విందు పలహారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సరోజినీ రత్నరాజు, ఫ్రాన్సిస్, సజీని లిల, కిరణ్, రాజు. అభిషేక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాబిస్ సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు



అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ: కుక్కలకు ర్యాబిస్ వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక క్వారీ రోడ్‌లో ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. కుక్కల భద్రత అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వెటర్నరీ సర్జన్ (వీధి కుక్కల పెంపకం) బి.అరుణ మాట్లాడుతూ ప్రతి శుక్ర, శనివారాల్లో యాంటీ ర్యాబిస్ ఇంజెక్షన్ 50 వార్డుల్లో జరుగుతుందన్నారు. రోజుకు 20 కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో సంరక్షించి కావ్లాసిన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినూత్న యానిమల్ వెల్ఫేర్ రిప్రజెంటేటివ్ వి.గోపికాంత్, యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఎక్స్ ఏపీసీఏ మెంబర్స్ పాల్గొన్నారు.

మారిన సిలబస్ తగ్గించాలంటూ వినతి



విజయవాడ వినతిపత్రం అందిస్తున్నా ఎస్టీయూ ఉపాధ్యాయులు నాయకులు

బిక్కవోలు: విద్యార్థులకు మారిన సిలబస్ తగ్గించాలంటూ విజయవాడలో రాష్ట ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ముల్లు రఘునాథరెడ్డికి వినతిపత్రం అందించారు. శనివారం విజయవాడలో నిర్వహించిన రాష్ట ఎస్టీయూ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాష్ట ఎస్టీయూ ఆర్థిక కమిటీ సభ్యులు తమలంపూడి ఈశ్వర్‌రెడ్డి, రాష్ట ఎస్టీయూ పురపాలక కమిటీ సభ్యులు వర్ధినేని పళ్లంరాజు సంయుక్త వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో 9, 10 తరగతి హిందీ, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులో సిలబస్ అధికంగా ఉండడం, అదేవిధంగా విద్యార్థుల స్థాయికి మించి సిలబస్ ఉందని కనీసం ఈ సంవత్సరం కొన్ని టాపిక్‌లు తగ్గించాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ముల్లు రఘునాథరెడ్డికు తెలియజేశారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

రంగంపేట: ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీఓ పి.వెంకటరత్నం తెలిపారు. మండలంలోని రంగంపేట, మర్రిపూడి, ఈలకొలను తదితర గ్రామాల్లో ఆయా పంచాయతీల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఎబేట్‌ను పిచికారీ చేయించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

40 మందికి దంత వైద్య సేవలు

పెదపూడి: అనపర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి స్వయంగా ఉచిత దంత వైద్య సేవలు అందించే కార్యక్రమం శనివారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సారథ్యంలో రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ ఆస్పత్రి వారు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి సూచనలతో వైద్య పరీక్షలు నిర్వహించారు. మొదటిగా మండల కేంద్రమైన అనపర్తిలో 40 మందికి దంత వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి పరీక్షల కోసం రిఫర్ చేశారు.

ఉద్యాన వనం.. నిర్వహణలోపం

- చిట్టడవిని తలపిస్తున్న కాటన్ పార్కు
- ఇబ్బందులు పడుతున్న సందర్శకులు, వాకర్స్
- పట్టించుకోని అధికారులు



పిచ్చి మొక్కలతో ఉన్న కాటన్ పార్కు



పిచ్చి మొక్కలు, పాదలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్న పార్కు

ధవళేశ్వరం: గలగల పారే గోదావరి పక్కన ప్రశాంత వాతావరణంలో నిర్మించిన కాటన్ పార్కు నిర్వహణ అధ్వానంగా మారింది. పాదలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తోంది. ప్రతి రోజూ వందలాది మంది సందర్శకులు, వాకర్స్ ఇక్కడకు వస్తుంటారు. పార్కుకి చేర్చి కాటన్ అతిథి గృహం ఉంది. ఈ అతిథి గృహంలో నిత్యం ఉన్నతాధికారులు వస్తుంటారు. అయినప్పటికీ పార్కు నిర్వహణపై అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడంతో కాటన్ పార్కు కళావిహీనంగా మారింది. దీంతో కాటన్ పార్కు చేర్చి ఉన్న మరో పార్కులో వాకర్స్ వాకింగ్ చేస్తున్నారు. ఒక్కోసారి వారే పార్కును శుభ్రం చేసుకుంటున్నారు.

గోదావరి అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ పార్కులలో సేద తిరేవారు. స్థానికులతో పాటు పర్యాటకులు కాటన్ బ్యారేజ్ అందాలను చూసేందుకు ఈ పార్కుకు వచ్చేవారు. ఈ పార్కు నుంచి చూస్తే బ్యారేజ్ నుంచి మిగులు జలాలు విడుదల చేసే సమయంలో గోదావరి అందాలు అద్భుతంగా కనిపిస్తాయి. దీంతో ఎక్కువ మంది పర్యాటకులు ఆగస్టు నుంచి నవంబర్ వరకూ వస్తారు. అయితే నిర్వహణ లేకపోవడంతో సందర్శకులు ఇబ్బంది పడుతున్నారు.

నిర్వహణపై దృష్టి సారించాలి

కాటన్ పార్కు నిర్వహణపై ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్వహణకు నిధులు కేటాయించి ఉదయం వాకర్స్‌కు, అనంతరం సందర్శకులకు కాటన్ పార్కును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఆట వస్తువులను ఏర్పాటు చేయాలి

ప్రతి ఒక్కరూ బిజీబిజీగా మారిన నేటి రోజుల్లో సెలవు రోజుల్లో సేదతీరేందుకు అధికంగా పార్కులకే వస్తున్నారు. విశాలవంతమైన ప్రదేశంలో గోదావరి అందాలు తిలకించేలా ఏర్పాటు చేసిన కాటన్ పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు చేస్తే చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఉంటుందని పర్యాటకులు కోరుతున్నారు. సుమారు 60వేల జనాభా కలిగిన ధవళేశ్వరంలో ఈ పార్కు తప్ప వేరేది లేకపోవడంతో రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తోందని, అధికారులు, ప్రజాప్రతినిధులు కాటన్ పార్కుపై దృష్టి సారించాలని పార్కును అభివృద్ధి చేయలని కోరుతున్నారు.

నియంతలా వ్యవహరిస్తున్న ఎన్నికల సంఘం

ఆర్పీసీ రాష్ట్ర అధ్యక్షుడు మేడా శ్రీనివాస్



మేడా శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యబద్ధంగా కాకుండా నియంత పాలన చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరంలో ఆర్పీసీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలుగా చలామణి అవుతున్న కొన్ని కార్పొరేట్ రాజకీయ పార్టీల కుట్రలో భాగంగానే ఇతర రాజకీయ పార్టీలను వేధిస్తూ రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల గుర్తుల విషయంలో న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీలులేదనడం ప్రజాస్వామ్యం విరుద్ధమన్నారు. ఎన్నికల సంఘమే చట్ట నిబంధనల ఉల్లంగిస్తే ఎన్నికల ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేయాలనడం హాస్యాస్పదమన్నారు. ఆర్టికల్ 226 ఉద్దేశాన్ని ఎన్నికల సంఘం వక్రీకరిస్తుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల సంఘం ముందే బాధితులు మొర పెట్టుకోవాలనడం సబబు కాదన్నారు.

యూటీఎఫ్‌ది 50 ఏళ్ల సుస్థిర ప్రస్థానం



కడియంలో యూటీఎఫ్ ఆవిర్భావదినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

కడియం: యూటీఎఫ్‌ది 50 సుదీర్ఘ ప్రస్థానమని జిల్లా ఆర్థిక కార్యదర్శి ఈవీవీఎస్ఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన కడియంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.అబ్బాయి, వి.శాస్త్రి నేతృత్వంలో జరిగింది. యూటీఎఫ్ నాయకులు కూచిపూడి వీరభద్రరావు జెండాని ఆవిష్కరించారు. నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు, ఎస్ అనిత, ఎంఎం ఫ్లోరెన్స్ తదితరులు 50 ఏళ్లలో యూటీఎఫ్ సాధించిన విజయాలను వివరించారు. క్రమశిక్షణ, విలువలు, పోరాట దీక్ష, బాధ్యతలు, హక్కులు కల్పన వంటివి యూటీఎఫ్ ప్రధాన ధ్యేయని వక్తలు పేర్కొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: హక్కులు, బాధ్యతలు రెండు కళ్ల ముందుకు సాగుతున్న 50 ఏళ్ల సుస్థిర ప్రస్థానం యూటీఎఫ్‌ది అని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా శనివారం బొమ్మూరులో జిల్లా నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఐవీతో పాటు యూటీఎఫ్ రాష్ట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పటి వరకూ రాష్టంలో ప్రాంతీయంగాను, క్యాడర్లు వారీగానూ ఉపాధ్యాయ సంఘాలు ఉండేవని, ప్రాంతీయ బేధాలు, కేడర్ల అసమానతలకు తెరవేస్తూ రాష్ట మంతటా ఒకటే అని, ఉపాధ్యాయులందరూ ఒకటే అనే భావనతో విశాల దృక్పథంతో 1974 ఆగస్టు 10న యూటీఎఫ్ ఒక చారిత్రక అవసరంగా అంకురించిందని ఆనాటి విశేషాలు తెలియజేశారు. రాష్ట అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయకర్, షరీఫ్, రాష్ట కార్యదర్శి ఎ.అరుణకుమారి, జిల్లా కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలు విజయ్ గౌరి, ఉపాధ్యక్షులు రాంబాబు, జిల్లా కార్యదర్శులు రమేష్, రవిబాబు, వెంకటరమణ, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు.

యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం ప్రారంభం

కాకినాడ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాల పరిధిలో యూటీఎఫ్ టీచర్లు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కుటుంబ సంక్షేమ పథకం శనివారం ప్రారంభమైంది. ది గోదావరి యూటీఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో దీన్ని రాష్ట యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, ఎ.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శులు మనోహర్, అన్నారాం, అరుణ కుమారి, రాష్ట సంఘం నేతలు కుమార్ రాజా, లక్ష్మీరాజ, మూడు జిల్లాల యుటిఎఫ్ బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే అంబేడ్కర్ విగ్రహంపై దాడులు



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న గూడూరి శ్రీనివాస్ తదితరులు

- విజయవాడలో స్మృతివనంపై దాడికి నిరసనగా వైఎస్సార్ సీపీ కొవ్వొత్తుల ర్యాలీ
- దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఇప్పటికీ సీఎం, డిప్యూటీ సీఎం స్పందించకపోవడం దారుణం
- వైఎస్సార్ సీపీ పార్లమెంటు ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: విజయవాడ నడిబొడ్డులోని అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడికి పాల్పడడం దారుణమని, ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలని రాజమహేంద్రవరం వైఎస్సార్ సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం రాజమహేంద్రవరంలోని క్వారీ జంక్షన్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంఘటనపై ఎప్పటికీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై టీడీపీ శ్రేణులు దాడి చేశారని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులలో అనేక మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టి రాష్ట్రపతికి మెమోరాండం ఇచ్చినట్టు తెలిపారు. అనపర్తి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అధికారుల అండతో దాడులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. విజయవాడ సంఘటనపై రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏపీ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కానుబోయిన సాగర్, పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, సాలా సావిత్రి, దాసి వెంకట్రావు, కాటం రజనీకాంత్, బిల్డర్ చిన్న, నక్కా నగేష్, సీరపు గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ఇండియన్ ఐకాన్ పురస్కారం

- ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవార్డులు
- మంత్రి కందుల దురేష్ చేతుల మీదుగా ప్రదానం



పురస్కారాలు అందుకున్న వి-శిష్ట రంగాల్లో ప్రముఖులు

సీటీఆర్ఐ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాలకు చెందిన విశిష్ట రంగాల్లో ప్రతిభావంతులైన 25 మందికి ఇండియన్ ఐకాన్ 2024 అవార్డులు ప్రదానం చేశారు. శనివారం స్థానిక ధర్మంచర కమ్యూనిటీ హాల్లో ప్రముఖ సంఘసేవకుడు డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షతన ప్రవాస భారతీయ నృత్యకారి రొయ్యూరు అశ్రీత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట సాంస్కృతిక, టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగం వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సైన్స్-టెక్నాలజీ, సాహిత్య, సాంస్కృతిక, సామాజికసేవ, కళా రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి, వారికి ఫిలాంత్రోఫిక్ సొసైటీ ద్వారా ఇండియన్ ఐకాన్ -2024 అవార్డులు అందించడం అభినందనీయమని అన్నారు. అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ గోదావరి జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజయోనా మాట్లాడుతూ తమ సంస్థ ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన సాహిత్య, సాంస్కృతిక, సామాజికాభ్యుదయ వాదులు, కళాకారులను గుర్తించి అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ప్రదానం చేశామని తెలిపారు. అంతర్జాతీయంగా మలేషియా, దుబాయ్, థాయిలాండ్ వంటి విదేశాలలో సైతం ప్రవాస తెలుగు సంఘాల సౌజన్యంతో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ద్వారా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, ప్రముక నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్

ఆదిత్య వలంటీర్ల సేవా కార్యక్రమాలు



శుభ్రం చేస్తున్న ఆదిత్య వలంటీర్లు

కంబాలచెరువు: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్‌కు చెందిన 50 మంది వలంటీర్లు శనివారం క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్‌ను శుభ్రం చేశారు. చెత్తను తొలగించారు. 12 అడుగుల మొక్కలను నాటారు. విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ షబనమ్ మాట్లాడుతూ ఆదిత్య విద్యార్థులు ఎన్నో సేవా కార్యక్రమాలను నగరమంతా చేస్తున్నారని, ఆర్టీసీ కాంప్లెక్స్ లోను ఎన్నోసార్లు పరిశుభ్రం చేసి మొక్కలు నాటి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి, తమకు ఎంతో సహకారం అందించారన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లను, నాగేశ్వరరావు, తదితర ప్రోగ్రాం ఆఫీసర్లను ప్రిన్సిపాల్స్ సీహెచ్ ఫణి కుమార్, ఎస్‌కేఎస్ రెహమాన్, రామకృష్ణ, చంద్రశేఖర్లు అభినందించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సుధాకర్ పట్నాయక్, డాక్టర్ బీహెచ్‌వీ రమాదేవి, కె.మహేశ్వరి, పి.సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం ఖ్యాతి జాతీయ స్థాయికి వెళ్లాలి

- రాష్ట పర్యాటక సంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



క్రికెట్ టోర్నీ కప్పును ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్, చిత్రంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, ఏఆర్‌డీ చీఫ్ ఎస్పీ చెంచురెడ్డి

ప్రకాశంనగర్: క్రీడల ద్వారా రాజమహేంద్రవరం కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని రాష్ట పర్యాటక సంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. శనివారం రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలోని క్రికెట్ గ్రౌండ్స్‌లో బజాజ్ గ్లాడియేటర్స్ కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, క్రమశిక్షణతో పాటు మనస్సుకు ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. రాజమహేంద్రవరంలో కార్పొరేట్ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, గవర్నమెంట్ ఉద్యోగుల శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇచ్చేందుకు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 2027 పుష్కరాలు నాటికి రాజమహేంద్రవరంలో ఆడిటోరియం, క్రీడా మైదాన ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో చర్చించి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టోర్నమెంట్ కప్పును ఆవిష్కరించారు. టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ మాట్లాడుతూ ఈ కార్పొరేట్ లీగ్ క్రికెట్ 2024 టోర్నమెంట్‌లో 8 టీంలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఇన్సూరెన్స్ - 11, ఎస్‌బీఐ-11, కలెక్టర్ - 11, పోలీస్ - 11, ఎన్జీవోస్ - 11, ఎలక్ట్రికల్ -11, లాయర్స్ -11, సీఏ - 11 టీంలు పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, ఏఆర్‌డీ చీఫ్ ఎస్పీ చెంచురెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు జయకిషన్, సతీష్, ప్రభాకర్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో హర్‌ఘర్ తిరంగా



సత్యదేవ నర్సరీలో జెండాను ఎగురవేస్తున్న అధికారులు, నాయకులు, నర్సరీ రైతులు

కడియం: కడియపులంకలోని పుల్లా చంటియ్యకు చెందిన సత్యదేవ నర్సరీలో శనివారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి పోసిన వెంకటచలం, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సుజాత, జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దుర్గేష్, మండల రెవెన్యూ అధికారి పోసిబాబు, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ పాల్గొని జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, జాతీయ జెండా స్ఫూర్తి, దేశ భక్తి తదితర అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, అధికారులు, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

జీతాలు విడుదల చేయాలని ధర్నా

కంబాలచెరువు: వెంటనే మూడు నెలల జీతాలు మంజూరు చేయలని ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్‌కు మూడు నెలలుగా జీతాలు అందలేదని, వారి ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. ఈ రోజుల్లో ఒక్కరోజు అద్దె పెండింగ్‌లో ఉన్నా ఇల్లు ఖాళీ చేయమంటున్నారని, చాలీచాలని జీతాలతో బతుకు నడపడం చాలా కష్టంగా ఉందన్నారు. ఇటువంటి తరుణంలో మూడు నెలలుగా జీతాలు మంజూరు చేయకపోతే వారు ఎలా బతకాలన్నారు. సంఘనాయకులు వి.కొండలరావు, మొలగాడ ప్రసాద్ రావు, కుమార్, పెద్దబ్బాయి మోహన్, నరేష్, సూరిబాబు, భాగ్యలక్ష్మి, సుశీల, అనంతలక్ష్మి, విజయలక్ష్మి, మీనాక్షి, పాల్గొన్నారు.

పెదపూడి తహసీల్దార్‌గా సీతాపతి బాధ్యతల స్వీకరణ

పెదపూడి: స్థానిక తహసీల్దార్‌గా సీతాపతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కాకినాడ అర్బన్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇంతవరకు తహసీల్దార్‌గా పని చేసిన రాజ్‌కుమార్ తిరిగి ఏలూరు వెళ్లిపోవడంతో ఆ స్థానంలో సీతాపతి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ రామ్‌కుమార్, ఆర్ఐ ఎం.త్రివేణి, వీఆర్వోలు గొల్లపల్లి అంజిబాబు, కరెడ్ల రమేష్, ఏడుకొండలు, గణపతి, భాగయ్య, పంపన శ్రీను, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

వేంకటేశ్వరునికి పూజలు



సంపరలో ప్రత్యేక అలంకరణలో ఉన్న వేంకటేశ్వరస్వామి వారు

పెదపూడి: సంపర గ్రామంలోని ప్రాచీన ప్రసిద్ధి చెందిన వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం మొదటి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు స్వామి వారికి పంచామృతాభిషేకం, తులసి పూజ, అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

రంగంపేట: చంద్రేడు గ్రామంలో ఉన్న పద్మావతి, అలివేలుమంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సాక్షి - సినిమా



శ్యామల:	రాయన్
సూర్యమినీ:	తూఫాన్
సూర్యప్యాలెస్:	మురారి
స్వామి:	శివంభజే
అశోక:	కల్కి2898ఏడి
శివజ్యోతి:	సింబా
	అనుశ్రీ కమిటీకుర్రోళ్లు
రంభ:	సూపర్‌డీలక్స్
ఊర్వశి:	తూఫాన్
మేనక:	ల్యాండ్‌మాఫియా,బడ్డీ
కుమారి:	మురారి
అప్సర:	భవనమ్
నామవరం	
వీఎస్.మహల్:	కమిటీకుర్రోళ్లు
ధవళేశ్వరం	
మురళీకృష్ణ:	కమిటీకుర్రోళ్లు
కడియం	
వెంకటసూర్య:	శివంభజే